భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

30, జనవరి 2026, శుక్రవారం భారత్ సమాచార్

మహిళా సమైక్య సభ్యులు ఈసైకిల్లో నమోదు



భారత్ సమాచార్, చిత్తూరు జిల్లా: పలమనేరు పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్వర్యంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సబ్సిడీతో అందిస్తున్న ఈ సైకిల్ లను పలమనేరు పురపాలక సంఘం సంబంధించి మహిళా సమైక్య సభ్యులు నమోదు కాబడిన 250మంది ఈ సైకిల్ లబ్ధిదారుల స్పెషల్ రిజిస్ట్రేషన్ ఎంట్రీ కార్యక్రమం నందుకు కుప్పం నందు హాజరుకావలెను. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం రూ. 36వేలు విలువ గల ఈ సైకిల్ లను సబ్సిడీపై రూ.24 వేలకే అందిస్తుందని ఈఎంఐ సౌకర్యం కూడా కలదని తెలిపారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్య దృష్ట్యా ప్రతిఒక్కరూ ఈ సైకిల్ లను వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. కుప్పంలో గురువారం ఏకకాలంలో5555 ఈ సైకిల్లను పంపిణీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిన్నిస్ రికార్డును సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, ప్రజా ప్రతినిధులు గిరి, కౌన్సిలర్ కిరణ్, బీఆర్సి కుమార్, పట్టణ అధ్యక్షులు కుట్టి, ఏరియా ఆసుపత్రి చైర్మన్ నాగరాజ్, భాస్కర్ యాదవ్, సీఎంఎం బాబా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar